www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 27, డిసెంబర్ 2024

పేజీలు: 04



# బలిజపల్లి గ్రామ పంచాయతీగానే ఉంటది

- గ్రామస్తుల అభీష్టమే నిర్ణయం
- బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే
- మండల కేంద్రం ఏర్పాటుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

బలిజపల్లి గ్రామస్తుల అభీష్టం మేరకు ఆ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉంచుతూనే బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారని మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తెలిపారు. బలిజపల్లి, జంగమయ్య పల్లి జంట గ్రామాలను ఒకటి చేస్తూ మేజర్ గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రపోజల్స్ కు బలిజపల్లి గ్రామస్తులు గత రెండు మూడు రోజులుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఆందోళన చేయడంతో బలిజపల్లి గ్రామాన్ని వారి మిగతా 2లో..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల
# ఝాన్సీ, యశస్వినిరెడ్డి దిగ్భ్రాంతి





పాలకుర్తి, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 26:

మాజీ ప్రధానిమంత్రి మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి భారత ఆర్థిక వ్యవస్థకు తీరని లోటని పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని వేడుకున్నారు. 1991లో పీవీ నర్సింహారావు ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి గా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు అని 2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ సమాచార చట్టం విద్య హక్కు చట్టం మిగతా 2లో..

# అనారోగ్యంతో కారోబార్ రవి మృతి



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, డిసెంబర్ 26:

పెద్ద వంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామ పంచాయతీ పాలనలో కీలక పాత్ర పోషించి గ్రామ అభివృద్ధిలో తనవంతు తోడ్పాటు అందించి ఓ మిగతా 2లో..

## కమ్యూనిస్టులు లేని
# పోరాటం లేదు

- భారత్ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు
- సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి



తొర్రూర్, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 26:

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జండాను తొర్రూర్ మండలంలోని విశ్రాంతి భవనంలో అరుణ పథకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి ఆవిష్క మిగతా 2లో..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఝాన్సీ యశస్విని రెడ్డి

# తీవ్ర దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి..)

లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్య లతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ చరిత్ర పుటల్లో మన్మోహన్ సింగ్ నిలుస్తారని ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డి పేర్కొన్నారు.

# బలిజపల్లి గ్రామపంచాయతీగానే ఉంటది..

(మొదటిపేజీ తరువాయి..)

అభీష్టం మేరకే ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉంచుతూ జంట గ్రామాలను మండలం చేసేందుకు నిర్ణయం జరిగినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలను గౌరవిస్తుందని అందులో భాగంగానే బలిజపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జంట గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనారోగ్యం కారణంతో కారోబార్ రవి మృతి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, డిసెంబర్ 26:**

పెద్ద వంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామ పంచాయతీ పాలనలో కీలక పాత్ర పోషించి గ్రామ అభివృద్ధిలో తనవంతు తోడ్పాటు అందించి ఓ పంచాయతీ కారోబార్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన జైన రవి కుమార్ (33) అనారోగ్యంతో మృతి చెందాడు.. గ్రామంలో గత ఎనమిదేళ్లుగా కారోబార్ విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరాడు. కాగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతిడికి భార్య ప్రవళిక, రెండేళ్ల కూతురు, మూడు నెలల కుమారుడు ఉన్నాడు. పన్నులు వసూలు చేయడం, దండోరా వేయించి ప్రజలను సమీకరించడం, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించాడని గ్రామస్తులు తన సేవలను గుర్తు చేసుకొంటూ కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయం క్రింద జీపీ తరపున రూ.10వేలు ఆర్థిక సాయాన్ని కార్యదర్శి హేమలత అందజేశారు. తహసీల్దార్ మహేందర్, ఆయా గ్రామాల జీపీ కార్యదర్శులు నాయకులు కారోబా ర్లు గ్రామసులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టులు లేని పోరాటం లేదు

(మొదటిపేజీ తరువాయి..)

రించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆపట్టి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, పున్నావు రాయిలర్ పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్దలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శాతం ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.కార్యదర్శి బి విజయ సారథి అనంతరం సిపిఐ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు..ఈ సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్,నాయకులు మండల నాయకులు గణపురం లక్ష్మణ్,వీరన్న, యం.వెంకన్న యం.యాకయ్య, ఐలయ్య,బిక్షపతి,



సోమన్న చంద్రయ్య, మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 26:**

ప్రపంచం మొత్తం 2024కి గుడ్‌బై చెప్పి.. 2025కి ఆహ్వానం పలికేందుకు సిద్ధం అవుతోంది.. అయితే, న్యూ ఇయర్ వేడుకలు జరిగే సమయంలో.. ఆయా సిటీల్లో ఎక్కడిక్కడ పోలీసులు పలు ఆంక్షలు విధిస్తున్నారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆంక్షలు పెడుతున్నారు.. న్యూ ఇయర్ వేడుకల కోసం ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ రూపొం దింస్తున్నారు. ఇక, న్యూ ఇయర్ వేడుకలకు సాగర నగరం వైజాగ్ ముస్తాబవుతుండగా.. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి పోలీస్ కమిషనర్ గైడ్‌లైన్స్ విడుదల చేశారు. ఇవెంట్స్ నిర్వహించాలనుకునే వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానించారు.. అయితే, అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు అర్ధరాత్రి 1 గంట వరకు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు విశాఖ పోలీస్ కమిషనర్.. ఇక, ఈవెంట్స్ నిర్వహించే వారు.. ఎంట్రీతో పాటు.. ఎగ్జిట్ పాయింట్స్ లో సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వాడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.. ఇక, నోవోటేల్ హోటల్ జంక్షన్, ఆర్‌కె బీచ్, భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో 'షీ–టీమ్స్' లను ఏర్పాటు చేయనున్నారు.. మద్యం తాగి వాహనం నడిపితే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలుశిక్ష తప్పదని.. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుందని కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్

- కేసులతో భయపెట్టలేరని విమర్శలు
- ఇచ్చిన హామీలపై శ్రద్ధ పెట్టాలన్న వేముల

**నిజామాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 26:**

ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయే తప్ప ఏ రంగం పైనా శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు సినీ హీరో అల్లు అర్జున్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కారు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నదని వేముల మండిపడ్డారు. కేసులతో తమ గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు.కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని గురువారం విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్‌ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. కేటీఆర్ అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతున్నదని, ప్రజా సమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని ÷ూజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని బనాయిస్తున్న కేసులను ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి.. క్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. కేసీఆర్ సైనికులం, తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టుకొచ్చిన మమ్మల్ని మీ చిల్లర వ్యూహాలు భయపెట్టలేవు. పోరాటం మాకు కొత్త కాదు. అక్రమ కేసులతో గొంతు నొక్కలేరని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలు అమలుచేయలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని అన్నారు.

# స్నేహ చికెన్ పరిశ్రమ దుర్మార్గాలపై విచారణ జరపాలి




## బలిజపల్లి గ్రామపంచాయతీ గానే ఉంటది.

- గ్రామస్తుల అభీష్టమే నిర్ణయం.
- బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే.
- మండల కేంద్రం ఏర్పాటుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.
- మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్.

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్**

బలిజపల్లి గ్రామస్తుల అభీష్టం మేరకు ఆ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉంచుతూనే బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారని మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తెలిపారు. బలిజపల్లి, జంగమయ్య పల్లి జంట గ్రామాలను ఒకటి చేస్తూ మేజర్ గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రపోజల్స్ కు బలిజపల్లి గ్రామస్తులు గత రెండు మూడు రోజులుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఆందోళన చేయడంతో బలిజపల్లి గ్రామాన్ని వారి అభీష్టం మేరకే ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉంచుతూ జంట గ్రామాలను మండలం చేసేందుకు నిర్ణయం జరిగినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలను గౌరవిస్తుందని అందులో భాగంగానే బలిజపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జంట గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

- కంపెనీ నుంచి వస్తున్న కంపుతో ఊపిరి తీసుకోలేక శ్వాసకోశ సమస్యలు.
- నిబంధనలకు తూట్లు పొడుస్తూ...ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి.
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ... వాయు కాలుష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో స్థానిక రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహా చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని,చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిం దని ఫిర్యాదు చేస్తే అధికారులు సర్వే నిర్వహించి.. రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభు త్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగిం చకూడదో.. వివరణ ఇవ్వాలని స్నేహా చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి ఫిబ్రవరి 28, 2024 న నోటీసులు జారీ చేశారన్నారు.నోటీసులు జారీ చేసి 10 నెలలు గడుస్తున్నా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు.స్నేహా చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉన్నప్పటికి స్నేహా కంపెనీ దౌర్జన్యంగా అధికంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు.తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి డెడ్ స్టోరేజీ లో కూడా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్లారని మండిపడ్డారు.

**పర్యావణానికి తూట్లు...**

అధికారుల అండదండలు ...ప్రజాప్రతినిధుల అభయ హస్తంతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోతుందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు. రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు.పెద్దమునగల్ చేడ్, బలీదుపల్లి శివారు మధ్యలో జహంగీర్ పీర్ దర్గా దగ్గర జాతీయ పక్షి నెమలులు, రాష్ట్ర జంతువైన జింకలు ఎక్కువగా ఉంటాయని,ఈ కలుషిత నీరు త్రాగి వీటితో పాటు పశువులు, గొర్రెలు కూడా చనిపోతున్నాయన్నారు. ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు.పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజ మాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్‌ను అందరికీ అమ్ముకుంటున్న యా జమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకే కులం వారికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ...పేద వర్గా లను విస్మరిస్తూ అరకొర అవకా శాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్ర మంలో బిసి పొలిటికల్ జెఎసి నాయ కులు రమేష్ సాగర్, చాకలి రమేష్, అంజన్న యాదవ్ ,మహేందర్ నాయుడు, మ్యాదరి రాజు, దేవర శివ, కుర్వ నరసింహ, శాఖ కొండన్న, గండి చంద్రయ్య, మూలమల్ల రాములు, రాజేష్, బోయ వినయ్, బోయ దాసు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠకుల అభిరుచికి నిలయం హైద్రాబాద్ బుక్ ఫేయిర్




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పుస్తక ప్రియుల అభిరుచికి నిలయం హైద్రాబాద్ బుక్ ఫెయిర్ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక ప్రతినిధులు గురువారం హైద్రాబాద్ లో గత రెండు వారాలుగా జరుగుతున్న 37వ బుక్ ఫెయిర్ ను సందర్శించారు.మూడు వందలకు పైగా ఉన్న బుక్ స్టాల్స్ లలో వైవిధ్యమైన కొన్ని లక్షల పుస్తకాలు ప్రదర్శనకు పెట్టడం అభినందనీయం అని ఆయన కొనియాడారు .ఇక్కడి సందర్శకులను చూస్తుంటే పాఠకుల సంఖ్య ఏ మాత్రం తగ్గలేదని తెలుస్తుందన్నారు.ప్రతీ జిల్లాలో బుక్ ఫెయిర్స్ నిర్వహించాలని, అందుకు వనపర్తి జిల్లాలో కూడా నిర్వహించడానికి తాము కొన్ని ప్రచురణ సంస్థలను కోరామని శంకర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్,శ్రీనివాస్, బైరోజు చంద్ర శేఖర్,ప్రవీణ్,డా.శ్యాం సుందర్,భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.






## సాయి నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 26**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నీరు పేదలకు ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీ రెండో వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గర్లపాటి శ్రీనివాసులు ఆదేశాలతో రెండో వార్డ్ కౌన్సిలర్ సుంకర నిర్మల బాలరాజు ఆధ్వర్యంలో రెండో వార్డులో ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని సర్వే అధికారులు స్థానిక నాయకులు సర్వే నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి సాయి నగర్ కాలనీ ప్రజల నుండి అపూర్వ స్థానం లభిస్తుంది. లబ్ధిదారులను గుర్తించడానికి కావలసిన పత్రాలను అధికారులు పరిశీలించి ఫోటో సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ రెండో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# నల్లమల్లలో నిర్మించబోయే ఎలివేటర్ కారిడార్, మద్దిమడుగు వంతెనను నిర్మాణం త్వరగా ప్రారంభించాలి

**– దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖను కోరిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 26**

తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ శక్తిపీఠమైన శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం దర్శనానికి వెళుతున్న సందర్భంగా మననూరులోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలకడం జరిగినది. ఈ సందర్భంగా నల్లమల్ల అడివి అభివృద్ధికి మరియు నల్లమల్ల అడవుల్లో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేయాలని కోరుతూ నల్లమల్ల అడవి ప్రాంతంలో అతి త్వరలో నిర్మించబోయే ఎలివేటెడ్ కారిడార్ ను తొందరగా నిర్మించే విధంగా అనుమంతులు వచ్చే విధంగా కృషి చేయాలని అలాగే మద్దిమడుగు వద్ద ఉన్న కృష్ణా నది మీద నిర్మించబోయే భార్య వంతెనను రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడేది త్వరలో ప్రారంభించే విధంగా సహాకారాలు అందించాలని మంత్రి కొండ సురేఖకు కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మాజీ సర్పంచ్ ఛత్రు నాయక్,కాశన్న యాదవ్,అంతటి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షునిగా తిరుపతయ్య యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపతయ్య యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు.త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు.నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఝాన్సీ యశస్విని రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ పాలకుర్తి డిసెంబర్ 26:**

మాజీ ప్రధానిమంత్రి మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి భారత ఆర్థిక వ్యవస్థ కు తీరని లోటని పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లు అన్నారు మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని వేడుకున్నారు1991 లో పీవీ నర్సింహారావు ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి గా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు అని 2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్య లతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ చరిత్ర పుటల్లో మన్మోహన్ సింగ్ నిలుస్తారని ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డి పేర్కొన్నారు

# సిఆర్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 26**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ ఒక సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం రోజున అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు నాగర్ కర్నూల్ జిల్లా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో కలిసి వారి సమస్యల కూడిన మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ను సిఆర్టి ల యొక్క సమస్యలను పరిష్కారమయ్యే విధంగా చొరవ కోరడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల యొక్క సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సన్మానించిన నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ యూనియన్ ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడు రాజేష్ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు నాగజ్యోతి రేణుక అనురాధ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

